


Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 49 | సోమవారం 14 జూలై 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



# విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతి



- ఏపీ సీఎం చంద్రబాబు నివాళి
- ప్రధాని మోడీ, తెలంగాణ సీఎం సంతాపం

హైదరాబాద్ - సూర్య వాస్తవం, జూలై 13:

**ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోట శ్రీనివాసరావుకు భార్య రుక్మిణి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన భౌతికకాయానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు.**

ఆయన మృతి విచారకరమని, తెలుగు సినీ రంగానికి తీరని లోటని పలువురు తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో కోట అంత్యక్రియలను కుటుంబ సభ్యులు సాయంత్రం నిర్వహించారు. 1942 జులై పదిన కృష్ణా జిల్లా కంకిపాడులో కోట జన్మించారు. సినిమాల్లోకి రాక ముందు స్టేట్ బ్యాంకులో పనిచేశారు. తెలుగుతోపాటు, తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో కూడా నటించారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. నట జీవితంలో తొమ్మిది 'నంది' పురస్కారాలు కైవసం చేసుకున్నారు. 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన సేవ చేశారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో మధురమైన పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వత ముద్ర వేసుకున్నారు. 1999 నుంచి 2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గ

- మిగతా 2లో..

# మేటి నటుడికి కడసారి వీడ్కోలు...

- జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన కోట అంత్యక్రియలు
- కోటకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన పెద్ద మనవడు శ్రీనివాస్

హైదరాబాద్ - సూర్య వాస్తవం, జూలై 13:

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి అంత్యక్రియలు ముగిశాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం (జూలై 13) ఉదయం హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. సినీ ప్రముఖులు, అభిమానుల

- మిగతా 2లో..





## 26 నుంచి 30 వరకు
# సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబు

- చంద్రబాబుతో పాటు వెళ్లనున్న మంత్రులు లోకేశ్, భరత్, నారాయణ, అధికారులు
- పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా

అమరావతి- సూర్య వాస్తవం, జూలై 13

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 30 వరకు ఆయన పర్యటన సాగనుంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటనలో



- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



# ఘోర రోడ్డు ప్రమాదం 8 మంది మృతి

- మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ రెడ్డిపల్లి చెరువు కట్టపై బోల్తా
- రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు వెళ్తుండగా బోల్తా పడిన వైనం
- ప్రమాదం జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు
- లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించిన పోలీసులు
- క్షతగాత్రులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

రాజంపేట - సూర్య వాస్తవం, జూలై 13

అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్టపై అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించి వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులంతా రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి జనార్ధనరెడ్డి స్పందించారు. జిల్లా అధికారులకు ఫోన్ చేసి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతులంతా కూలీలు కావడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# ఉధృతంగా వశిష్ట గోదావరి

- కోడేరు పుష్కర ఘాట్ వద్ద మూడు అడుగులకు చేరిన నీరు
- లంక గ్రామాలకు నిలిచిన రాకపోకలు



ఆచంట- సూర్య వాస్తవం, జూలై 13 :

వశిష్ట గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. కోడేరు పుష్కర ఘాట్ వద్ద ఆదివారం సాయంత్రానికి మూడు అడుగులకు వరద నీరు చేరింది. వరద గంటగంటకూ పెరుగు తుండ డంతో లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుత వారికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. కోడేరు వద్ద కూడా

- మిగతా 2లో..

## స్పేస్ పాలసీ
# ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

- ఐదేళ్ల కాలవ్యవధితో ఏపీ అంతరిక్ష విధానం
- స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆదేశాలు
- దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం




అమరావతి- సూర్య వాస్తవం, జూలై 13

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి వర్తించే కొత్త అంతరిక్ష విధానాన్ని (స్పేస్ పాలసీ) ప్రకటించింది. ఈ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర స్పేస్ సిటీ కార్పొరేషన్‌ను ఏర్పాటు

- మిగతా 2లో..

# 26 నుంచి 30 వరకు
# సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు బృందం అక్కడి ప్రభుత్వ పెద్దలతో మరియు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా తెలియజేస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగనున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేస్తున్న విదేశీ పర్యటనలు రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనవిగా భావిస్తున్నారు. గతంలో కూడా ఆయన పలుమార్లు విదేశాల్లో పర్యటించి భారీ ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో సఫలమయ్యారు. సింగపూర్ పర్యటన కూడా అదే కోవలో జరుగుతుందని భావిస్తున్నారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నారు. అంతేకాకుండా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఉత్తమ విధానాలను కూడా స్వీకరించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# రాజ్యసభకు నలుగురు ప్రముఖులు..

## - నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం**

రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. పలువురు సభ్యుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్యం, సైన్స్, కళలు మరియు సామాజిక సేవ వంటి రంగాలలో విశేష సేవలందించిన ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లాయర్ ఉజ్వల్ నిగమ్, సదానందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.

**ఇదీ నేపథ్యం..**

ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.

సదానందన్ మాస్తే.. కేరళలో అట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త, విద్యావేత్త.

హర్ష్ వర్ధన్ ష్రింగ్లా.. భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త.

డాక్టర్ మీనాక్షి జైన్.. ప్రముఖ చరిత్రకారిణి, విద్యావేత్త.

# ఉధృతంగా వశిష్ట గోదావరి

(మొదటిపేజీ తరువాయి)

క్రమక్రమంగా గోదావరి పెరుగుతుండడంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వరద నీరు నెమ్మది నెమ్మదిగా పల్లపు లంక ప్రాంతాల్లోకి చేరుతోంది. భీమలాపురం ఏటిగట్టు దిగువ ఉన్న నివాస ప్రాంతాల వారిని వరద ఏక్షణాన్నైనా చుట్టుముట్టే ప్రమాదం ఉండడంతో వారు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. లంక గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో రైతులు లంక గ్రామాల నుంచి పడవలపై కొబ్బరి కాయలను సురక్షిత ప్రాంతాలకు, పశువులను ఏటిగట్టుకు తరలిస్తున్నారు. సోమవారం నాటికి గోదావరి మరింత పెరిగే అవకాశం ఉందని, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ జి.కనకరాజు హెచ్చరికలు జారీ చేశారు. కోడేరు వద్ద ఇంజన్ పడవలను రెండింటిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కనకాయలంక కాజ్‌వేపైకి చేరిన వరద నీరు యలమంచిలి మండలం కనకాయలంక కాజ్‌వేపైకి వరద నీరు చేరింది. వరద మరింత పెరిగితే కాజ్‌వేపై రాకపోకలకు ఇబ్బందులు తప్పవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు, తహశీల్దార్ గ్రంధి పవన్‌కుమార్%ా% కనకాయలంక, పెదలంక గ్రామాల్లో పర్యటించి వరద ప్రవాహాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ వరద తీవ్రత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని, ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. కొవ్వూరు గోష్పద క్షేత్రం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద శనివారం 10.70 అడుగులు ఉన్న నీటిమట్టం ఆదివారానికి 10.90 అడుగులకు చేరుకుంది. 5,43,409 క్యూసెక్కులు ఉన్న వరద నీరు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు 7,29,599 క్యూసెక్కులకు చేరుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా తగ్గింది. సాయంత్రం ఆరు గంటలకు 6,14,762 క్యూసెక్కులు ఉంది. ఎగువన భద్రాచలంలో నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో ధవళేశ్వరం వద్ద కూడా క్రమంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# స్పేస్ పాలసీ ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ స్పేస్ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం వంటి లక్ష్యాలను ప్రభుత్వం పెట్టుకుంది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఈ ప్రాజెక్టులలో భాగస్వామ్యులుగా చేసుకోవాలని సూచించింది. స్పేస్ సిటీ కార్పొరేషన్ అంతరిక్ష ప్రాజెక్టుల అమలుకు సహాయం చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ స్పేస్ సిటీలు సత్యసాయి మరియు తిరుపతి జిల్లాల్లో ఏర్పాటు చేయబడతాయి. భూ కేటాయింపులు మరియు దరఖాస్తుల పరిశీలన వంటి ప్రక్రియలు ఒక కమిటీ ద్వారా అనుమతులు పొందుతాయని ప్రభుత్వం తెలియజేసింది.

# విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతి

(మొదటిపేజీ తరువాయి)





బిజెపి ఎమ్మెల్యేగా పనిచేశారు. దర్శకుడు, నిర్మాత క్రాంతికుమార్ ఆయనకు వెండి తెరపై తొలి అవకాశం ఇచ్చారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి కోట శ్రీనివాసరావు అడుగుపెట్టారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. 750కిపైగా చిత్రాల్లో నటించారు. కోట కుమారుడు కోట ప్రసాద్ 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

**బాధాకరం : ప్రధాని మోడీ**

కోట శ్రీనివాసరావు మృతి బాధాకరమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 'ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ గుర్తుండిపోతాయి. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.





**చంద్రబాబు నివాళి**

జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఉంచిన కోట శ్రీనివాసరావు భౌతికకాయానికి పూల మాల వేసి ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్ర బాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోట భౌతికకాయాన్ని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, ప్రముఖ సినీనటుడు చిరంజీవి తదిత రులు సందర్శించి నివాళులర్పించారు.



**ఏ పాత్రయినా చేయగలడు : చిరంజీవి**

'లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు ఇక లేరనే వార్త ఎంతో కలచివేసింది. 'ప్రాణం ఖరీదు'తో ఆయన నేనూ ఒకేసారి సినిమా కెరీర్ ప్రారంభించాం. ఆ తర్వాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రనీ తన విలక్షణ, ప్రత్యేక శైలితో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారక్టర్ ఇలా ఏ పాత్ర అయినా తాను మాత్రమే చేయగలడన్న గొప్పగా నటించారు. కోట శ్రీనివాసరావు లాంటి నటుడు లేనిలోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రేమికులకు ఎన్నటికీ తీరనిది' అని పేర్కొన్నారు.

**సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం**

కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మాజీ సిఎం, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కెసిఆర్, సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల, ఎపి మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, వై.సత్యకుమార్, బిసి జనార్ధన్‌రెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.మంగరాజు, ఎస్.అనిల్‌కుమార్, తెలంగాణ

**ముగిసిన కోటా.శ్రీనివాసరావు అంత్యక్రియలు**

సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య ప్రముఖ సినీనటుడు కోటా.శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. ఆదివారం మధ్యాహ్నం ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది. ఇందులో అభిమానులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు చేశారు. తన విలక్షణ నటనతో తెలుగు సినీ ప్రియులకు చేరువైన కోట శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఈ రోజు ఉదయం ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో ఆయన కన్నుమూశారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## మేటి నటుడికి కడసారి వీడ్కోలు...

(మొదటిపేజీ తరువాయి)

కన్నీటి వీడ్కోలు మధ్య ఆయన అంత్యక్రియలు హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో జరిగాయి. ఆయన పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఫిల్మ్ నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర సాగింది. వందలాది మంది సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు కడసారి నివాళులర్పించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రకాశ్ రాజ్, వెంకటేశ్, రానా దగ్గుబాటి వంటి పలువురు సినీ ప్రముఖులు కోట శ్రీనివాసరావుకు నివాళు లర్పించారు. చిరంజీవి ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి, ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరిద్దరూ ఒకే సినిమాతో (ప్రాణం ఖరీదు, 1978) తమ సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితర రాజకీయ ప్రముఖులు కూడా ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కోట శ్రీనివాసరావు తెలుగు సినీ చరిత్రలో తనదైన ముద్ర వేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా తన సినీ జీవితంలో 750కి పైగా సినిమాల్లో నటించారు. ఆయన విలక్షణమైన నటనకు, ముక్కుసూటి వ్యక్తిత్వానికి పేరుగాంచారు. పద్మశ్రీ పురస్కారం అందుకున్న కోట శ్రీనివాసరావు 1999 నుండి 2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు.







# ఏపీలో తుంగభద్ర నది నుంచి ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు వెలికితీత

- కర్ణాటక నుంచి మంత్రాలయం వచ్చిన భక్తులు
- తుంగభద్ర నది వద్ద ఫొటోలు తీసుకుంటూ ప్రవాహంలో చిక్కుకున్న వైనం
- మృతులు కర్ణాటకకు చెందిన డిగ్రీ విద్యార్థులు



**అమరావతి - సూర్య వాస్తవం, జూలై 13**

ఏపీలో తుంగభద్ర నదిలో మునిగి మరణించిన ముగ్గురు భక్తుల మృతదేహాలను వెలికితీశారు. మృతులు కర్ణాటకకు చెందిన సచిన్ (20), ప్రమోద్ (20), అజిత్ (19)గా గుర్తించారు. వీరు శనివారం నాడు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలోని మంత్రాలయం పుణ్యక్షేత్రం వద్ద తుంగభద్ర నదిలో స్నానం చేస్తూ, ఫోటోలు తీస్తూ మునిగిపోయారు. సచిన్ ప్రమాదవశాత్తు జారిపడగా, అతన్ని కాపాడటానికి ప్రయత్నించి ప్రమోద్, అజిత్ కూడా మునిగిపోయారు. వారి స్నేహితుడు రఘునాథ్‌ను స్థానికులు రక్షించారు.

తుంగభద్ర డ్యామ్ నుంచి భారీగా నీరు వస్తున్నప్పటికీ, హెచ్చరికలను విస్మరించి యువకులు నదిలోకి దిగి ప్రమాదానికి గురయ్యారు. కర్ణాటక నుంచి ఏడుగురు భక్తుల బృందం శుక్రవారం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం మంత్రాలయానికి చేరుకుంది. వారు హొటల్ నుంచి బయలుదేరి నది ఒడ్డుకు వెళ్లారు. బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుని వారిలో ముగ్గురు భక్తులను కొట్టుకుపోయారు. వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించినా, భారీ వర్షం కారణంగా ఆటంకం ఏర్పడింది. ఆదివారం ఉదయం గాలింపు చర్యలు తిరిగి ప్రారంభం కాగా, వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరణించిన వారు కర్ణాటకలోని హాసన్ జిల్లాలోని జవగల్లుకు చెందిన డిగ్రీ విద్యార్థులుగా గుర్తించారు.

# వలంటీర్ల వ్యవస్థపై కేడర్ గుర్రు

**గుంటూరు - సూర్య వాస్తవం**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి. అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోనన్నహామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి. ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్ధమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. ప్రజలకు కూడా అసలు వైసీపీ నేతలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో స్థానిక నాయకత్వానికి, ప్రజలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. ఈ కారణంగానే గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వాలంటీర్లు వెళ్లలేదు. కార్యకర్తలు వెళ్లలేదు. ఫలితంగా పదకొండు సీట్లకే పరిమితమవ్వాల్సి వచ్చింది. మద్యం దుకాణాల విషయంలోనూ... ఇక మద్యం దుకాణాల విషయంలోనూ జగన్ ది తప్పుడు నిర్ణయమేనని వైసీపీనేతలు బాహాటంగా చెబుతున్నారు. ఎప్పుడూ లేనిది చరిత్రలో తొలిసారి ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహించడమేంటని, ఆ దుకాణాలు ఉంటే వేలంలో తాము సాధించుకుని పదో పరకో సంపాదించుకునే అవకాశాన్ని కూడా జగన్ పోగొట్టారని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ అధికారంలోకి రావడానికి తమ జేబు నుంచి డబ్బులు తీసి ఖర్చు పెట్టుకున్నా తర్వాత ఐదేళ్ల పాటు సంపాదించుకునే మార్గం లేక ఆర్థికంగా నష్టపోయామన్న ఆవేదన అందరిలోనూ ఉంది. అందుకే జగన్ తొలుత వాలంటీర్లు, మద్యం దుకాణాలపై తన విధానాన్ని చెప్పాలని వైసీపీ నేతలే ప్రశ్నించడం ఇప్పుడు పార్టీ నాయకత్వానికి మింగుడుపడటం లేదు.

## ఓర్వకల్లు కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్

**కర్నూలు - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను సోమవారం ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది. ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, మొత్తం భూమిలో 52 శాతం పారిశ్రామిక అవసరాలకు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఈ తుది మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపింది."ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఆమోదించిన విధంగా, లోని ఓర్వకల్ నోడ్‌కు సంబంధించిన 9,718.84 ఎకరాలతుది మాస్టర్ ప్లాన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా ప్రచురిస్తోంది" అని యువరాజ్ జీవోలో పేర్కొన్నారు.ఓర్వకల్ నోడ్‌లో పారిశ్రామిక అవసరాల కోసం మొదటి దశలో 1,424 ఎకరాలు, రెండో దశలో 3,594 ఎకరాలు, మూడో దశలో 5,017 ఎకరాలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన భూమిని రవాణా, నివాస, వాణిజ్య, ప్రభుత్వ, సెమీ-పబ్లిక్ ప్రాంతాలు, పబ్లిక్ యుటిలిటీలు, రోడ్లు, గ్రీన్ ఏరియాలు, వాటర్‌బాడీలు వంటి మౌలిక సదుపాయాల కోసం దాదాపు సమాన దశల్లో ఉపయోగించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉంటుంది. ఇది దేశంలోని మధ్య ప్రాంతాలను దక్షిణ ప్రాంతాలతో కలుపుతుంది.

## జరా భద్రం...నకిలీ విజిలెన్స్ ఆఫీసర్స్...

**తిరుపతి - సూర్య వాస్తవం**

తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు. ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. అరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు.గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదిరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి అరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రైళ్లు రాకుండా అడ్డుపడుతున్న ట్రావెల్స్...

## వృధాగా మారిన కోచింగ్ డిపో...

**విజయవాడ - సూర్య వాస్తవం**



స్వప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టడం విజయవాడ రాజకీయానికే చెల్లుతుంది. అన్నీ సిద్ధంగా ఉన్నా వందే భారత్ రైలును మంజూరు చేయకుండా స్థానిక రాజకీయం అడ్డు పడుతోంది. ఏడాదిన్నర క్రితమే వందే భారత్ ర్యాక్ మెయింటెయినెన్స్ డిపో సిద్ధమైనా, సాంకేతిక సమస్యలు, రైళ్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. స్వప్రయోజనాల ముందు ప్రజల సమస్యలు, అవసరాలు పట్టవని విజయవాడ రాజకీయం రుజువు చేసింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు తమకు వందే భారత్ రైళ్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుంటే విజయవాడ కేంద్రంగా నడిచే రాజకీయం మాత్రం రైళ్లు రాకుండా అడ్డు పడుతున్నాయి. ఎప్పుడో రావాల్సిన వందే భారత్‌కు ఆటంకాలు సృష్టిస్తున్నాయి.విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్స్ లేవు. పైనుంచి వచ్చే రైళ్లలో విజయవాడ కోటా పెద్దగా ఉండదు. దీంతో టిక్కెట్లు దక్కడం దాదాపు అసాధ్యం. దీంతో విజయవాడ బెంగుళూరు మధ్య ట్రావెల్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రావెల్స్ బస్సులు బెంగుళూరుకు నడుస్తుంటాయి. సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల మధ్యలో విజయవాడ వారధి నుంచి పెద్ద సంఖ్యలో బెంగుళూరుకు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. 12 -13 గంటల ప్రయాణ సమయమైనా ఈ బస్సుల్లో టిక్కెట్లకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది.విజయవాడ నుంచి బెంగుళూరుకు వందే భారత్ రైలు వస్తే ట్రావెల్స్ వ్యాపారానికి గండి పడుతుంది. ప్రస్తుతం ఉన్న 13-14 గంటల ప్రయాణం 9 గంటలకు తగ్గిపోతుంది. ఇప్పటికే రైళ్ల రాకపోకల షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. గత మేలోనే వందే భారత్‌కు పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ జూన్‌లో మొదలు కావాల్సిఉంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.వందే భారత్‌కు రైల్వే బోర్డు అనుమతించగానే ట్రావెల్స్ వ్యాపారులు రాజకీయ నేతల్ని ఆశ్రయించారు. తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఒత్తిడి చేయడంతో వందే భారత్‌కు అనుమతి రాలేదు. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను విజయవాడలో చేశారు.విజయవాడ నుంచి బెంగుళూరు వందే భారత్ జాప్యం కావడంపై రైల్వే వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానిక రాజకీయాలే కారణంగా తెలుస్తోంది. ఈ ఏడాది రైల్వే బడ్జెట్ రూపకల్పన సమయంలో జీఎంతో ఏపీకి చెందిన ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ల వారీగా అందరి నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ క్రమంలో బెంగుళూరుకు డైరెక్ట్ రైళ్ల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావనకు రావడంతో దానిని పక్కన పెట్టాల్సిందిగా ప్రజా ప్రతినిధులు సూచించడంతో రైల్వే అధికారులు విస్తుబోయారు.విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. విజయవాడ మీదుగా ప్రయాణించే ఇతర జోన్ల రైళ్లలో డివిజన్ కోటా సీట్లు ఉండవు. దీంతో విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్లాలనుకునే సగటు ప్రయాణికులకు సీట్లు దక్కే పరిస్థితి లేదు.దశాబ్దాలుగా విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్ వేయకపోవడానికి ట్రావెల్స్ రాజకీయమే కారణమని రైల్వే వర్గాలు స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వ్యాపారాన్ని కాపాడేందుకే ప్రజా ప్రతినిధులు కొత్త రైళ్లను రాకుండా అడ్డుపడుతున్నట్టు తెలుస్తోంది. సుదీర్ఘ ప్రయత్నాలు, రైల్వే అధికారుల చొరవతో కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడిపేందుకు రైల్వే శాఖ అనుమతించినా మళ్లీ రాజకీయం అడ్డుపడింది.

వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరా బాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి. బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు కొద్దినెలల క్రితమే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12-14 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు నుంచి ఐదు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.

వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగ ళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ- బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది. ఇప్పటికే వందే భారత్ రైలు రాకపోకలు మొదలు పెట్టాల్సి ఉన్నా స్థానిక నాయకుల ఒత్తిళ్లతో ర్యాక్స్ విజయవాడ చేరుకోలేదని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.విజయవాడ నుంచి ప్రధాన నగరాలకు నేరుగా వందే భారత్ రైళ్లను నడపాలనే ఉద్దేశంతో మూడేళ్ల క్రితమే రైల్వే శాఖ ఏర్పాట్లు ప్రారంభించింది. ఇందులో భాగంగా అప్‌యార్డ్ కాలనీ సమీపంలో పాలఫ్యాక్టరీ వెనుక భాగంలో రూ.140కోట్ల రుపాయల వ్యయంతో వందే భారత్ కోచింగ్ డిపో, ర్యాక్ మెయింటెయినెన్స్ సెంటర్ నిర్మించారు. ఇందులో ఏకకాలంలో మూడు ర్యాక్స్ ( మూడు పూర్తి స్థాయి రైళ్లు ) మెయింటెయిన్ చేసేలా డిపోను నిర్మించారు. ఈ డిపో నిర్మాణ సమయంలో సాంకేతిక అంశాలను విజయవాడ డివిజన్ రైల్వే ఉన్నతాధికారులు విస్మరించినట్టు తెలుస్తోంది.మరోవైపు బెంగుళూరుకు రైళ్లను నడపడంలో జాప్యానికి గుంతకల్లు-ధర్మవరం-బెంగుళూరు మార్గంలో రైల్వే విద్యుదీకరణ పనుల్లో జాప్యం జరగడం కారణమని అధికారులు చెబుతున్నారు. గుంతకల్లు, ధర్మవరం సెక్షన్ పనులు ఇప్పటికే పూర్తైనా, ధర్మవరం-బెంగుళూరు సెక్షన్ పనులు పూర్తి కాలేదు. ధర్మవరం-పెనుకొండ మధ్య పనులు సాగుతున్నాయి.43 కిలోమీటర్ల మార్గాన్ని విద్యుదీకరించడానికి టెండర్లు పూర్తైనా పనులు పూర్తికాలేదు.

ఏపీ - కర్ణాటక మధ్య రాకపోకలు వేగంగా జరగడంతో పాటు రాయలసీమ ప్రాంతాలకు ఏపీ రాజధానితో అనుసంధానించవచ్చని చెబుతున్నారు,. విజయవాడ రైల్వే స్టేషన్ పది ప్లాట్‌ఫామ్‌ల నుంచి అప్‌యార్డ్‌లో నిర్మించిన కొత్త కోచింగ్ డిపోకు రైళ్లు చేరుకునేలా కనెక్టివిటీ ఇవ్వడం అధికారులు మరిచారు. ప్రస్తుతం పదో నంబర ప్లాట్‌ఫాంకు వచ్చిన రైళ్లు మాత్రమే కొత్త కోచింగ్ డిపోకు వెళ్లే అవకాశం ఉంది. మిగిలిన తొమ్మిది ప్లాట్‌ఫామ్‌లతో ఈ డిపోకు కనెక్టివిటీ లేనట్టు చెబుతున్నారు.ఇటీవల రైల్వే బోర్డు అధికారుల తనిఖీల్లో ఈ అంశం వెలుగు చూసింది. రూ.140 కోట్లు ఖర్చుతో నిర్మించిన డిపోకు ఇంటర్ లాకింగ్ కనెక్టివిటీ లేకపోవడంపై బాధ్యులైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. మరోవైపు విజయవాడ నుంచి బెంగుళూరుకు డైలీ సర్వీస్ నడపడానికి రెండు వైపులా ప్రయాణించే రెండు ర్యాక్స్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

# తాడిపత్రిలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్

**అనంతపురం - సూర్య వాస్తవం**

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం తలారి చెరువు సమీపంలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం అధికారులు భూములను పరిశీలిస్తున్నారు.అనంతపురం జిల్లాలో అరటి ఉత్పత్తి నాణ్యతను పెంచడానికి, తాడిపత్రి ప్రాంతంలో అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, సారవంతమైన నేల, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుని అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.అరటి పరిశోధన కేంద్రాన్ని స్థాపించడానికి అనువైన భూమిని గుర్తించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తాడిపత్రి మండలం తలారి చెరువు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆయనతో పాటు ఃబూాఒ (భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్)ప్రతినిధి పరేష్ దేశాయ్, ఆర్అండ్‌డీ ప్రతినిధి జయప్రకాష్‌తోపాటుగా పలువురు అధికారులు ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ ప్రాంతంలో పంట ఉత్పత్తికి అవసరమైన సారవంతమైన నేల, నీటి వనరులు, రవాణా సౌకర్యాల గురించి కలెక్టర్ వినోద్ కుమార్ చెప్పారు.భారతదేశం అంతటా పంట విత్తనాల అభివృద్ధికి తోడ్పడటానికి, అరటి టిష్యూ కల్చర్ పరిశోధనపై ప్రత్యేక



దృష్టి సారించడానికి, కేంద్ర ప్రభుత్వం కింద పనిచేసే ఃబూాఒ ఆధ్వర్యంలో అరటి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. అనంతపురం జిల్లాలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు దీని కోసం ప్రతిపాదన పంపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, కేంద్ర సంస్థ అవసరాలకు అనుగుణంగా అత్యంత అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించడానికి అనంతపురం జిల్లా కలెక్టర్ అనేక ప్రదేశాలను సందర్శించారు. 50 ఎకరాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నట్టుగా కలెక్టర్చెప్పారు.భూమిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కొన్ని ప్రదేశాల్లో నీరు, విద్యుత్, రోడ్డు అనుసంధానం, నేల, వాతావరణ అనుకూలత వంటి పరిస్థితులను బృందం అంచనా వేసింది. ఈ ప్రాంతంలో అరటిపరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు అధిక నాణ్యత గల, పరిశోధన ఆధారిత మొక్కల రకాలను ఉత్పత్తి చేయె?చ్చని అధికారులు అన్నారు.

## చరిత్రలో ముస్లీంలకు గుర్తింపు ఇచ్చింది జగన్ ప్రభుత్వమే..

### - వైసీపీ పార్టీ గ్రీవెన్సు సెల్ జిల్లా అధ్యక్షులు, బాకే హాబీబుల్లా



**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం, జూలై 13:** గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వములో ముస్లీంలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా సంక్షేమ పథకాలను అందరితో సమానంగా అవకాశాలు కల్పించడం జరిగిందనీ ...జగన్ ప్రభుత్వములో ఉప ముఖ్యమంత్రి పదవి తో పాటు చరిత్రల లో ఏనాడు లేనివిధంగా ముస్లీంలకు ఎన్నో గౌరవ ప్రదమైన రాజకీయ పదవులు ఇచ్చి గౌరవించడం జరిగిందనీ తెలిపారు వైసీపీ గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఇక పేద ముస్లీం వర్గాలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే నని, ప్రస్తుతం టీడీపీ పార్టీ రాజకీయంగా బీజేపీ సనాతన బాటలో నడిచే పార్టీలతో పొత్తు తరువాత ముస్లీంలకు సమానంగా న్యాయంగా దక్కవలసిన అన్ని విషయాలలో గుర్తింపు దక్కడం లేదు, అన్యాయం జరుగుతూనే ఉంది. ముస్లీం లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు ఇవ్వలేదు, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముస్లింలపై మొసలి కన్నీళ్లు, టీడీపీ పార్టీలో సైతం ముస్లీం మైనార్టీ నాయకులను కరివేపాకు గా వాడుకొంటున్నారని అనుమానం కలుగుతోంది, గతంలో నంద్యాల నందు అబ్దుల్ సలాం కుటుంభం ఆత్మహత్య చేసుకొంటే ఈ సంఘటనకు జగన్ ప్రభుత్వం కారణం అని దాదాపు గా ప్రతి మీటింగులో చంద్రబాబు ఆనాటి జగన్ ప్రభుత్వము పై లేని పోని విమర్శలు చేయడం జరిగింది, మొన్న జరిగిన ఎన్నికల్లో బాబు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు ఒక్కహామీ కూడా అమలు చేయలేదు అదే విధంగా ఎన్నో ఏళ్ళుగా తన పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న మైనార్టీ నాయకులను సైతం పట్టించుకోవడం లేదని తెలుస్తున్నది, దీనికి నిదర్శనంగా మొన్న నెల్లూరు జిల్లాలోని విడవలూరు లో ఒక టీడీపీ మైనార్టీ నాయకుడు తనకు పార్టీ పెద్దల ద్వారా తనకు అన్యాయం జరిగిందని ఆత్మహత్య యత్నం సంఘటనను చూస్తుంటే టీడీపీ పార్టీ కి కష్టపడి పనిచేసిన ముస్లీం నాయకులపై కూడా ప్రేమ లేదని తెలుస్తున్నది, నెల్లూరు జిల్లా మైనార్టీ నాయకుడి తరహాలో రాష్ట్రంలో మైనార్టీలు అధికంగా ఉన్న ప్రతి జిల్లాలోను టీడీపీ మైనార్టీ నాయకులకు టీడీపీ పెద్దల ద్వారా అవమానాలు, అన్యాయాలు జరుగుచున్నవని తెలుస్తున్నది. ప్రస్తుతం సనాతన పార్టీ లతో జత కట్టిన నాటి నుండి టీడీపీ పార్టీ బైటికి సెక్యూలర్ భావాలు లోపల ముస్లీం వ్యతిరేక భావాలు ఉన్నట్టుగా ముస్లీంలకు అనుమానం కలుగుతుందనీ ఆయన తెలియజేశారు.

## సబ్సిడీతో పంట విత్తనాలు అందించాలి : సీపీఐ



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూలై 13:** రైతులకు 90% సబ్సిడీతో అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి ఆర్ రవీంద్ర పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామం నందు సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ.5 లక్షల వరకు పంట రుణాలు అందించాలి. వరికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించాలి. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చలపతి శాఖ కార్యదర్శి ఆదినారాయణ సహయ కార్యదర్శి మల్లన్న, లక్ష్మన్న, మల్లికార్జున, సోమనాథ్, రాజమ్మ పెద్దయ్య, ఖలీల్, నాగప్ప, బాబయ్య, రసూల్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

### ఏ.ఎన్.ఎంల కౌన్సెలింగ్‌లో

## అక్రమాలు జరిగితే సహించను

### - డీఎంహెచ్ ఓ డాక్టర్ ఈబీ దేవికి కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హెచ్చరిక




**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, జూలై 13:**సచివాలయ ఏ.ఎన్.ఎంల బదిలీ కౌన్సెలింగ్ లో అక్రమాలు, అవకతవకలు జరిగితే సహించనని అనంతపురం కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ హెచ్చరించారు. అనంత పురంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఆన్ లైన్ ద్వారా జరుగుతున్న "ఏఎన్ఎంల రీ కౌన్సెలింగ్ ప్రక్రియను ఆదివారం కలెక్టర్ తనిఖీ చేసారు. పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని డి.ఎం.అండ్.హెచ్ ఓ డాక్టర్ ఈబీ దేవి సహా సంబంధిత అధికారులను ఆదేశించారు.

### రాష్ట్రంలో విశ్వ విద్యాలయాలు

## ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి

- ఉన్నత విద్య పడకేసింది
- ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి
- డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమే కాలేదు
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం, జూలై 13:** నిధుల, సిబ్బంది కొరత కారణంగా రాష్ట్రంలో ఉన్నత విద్య నిర్వీర్యమైందని, పడకేసింది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 17 విశ్వ విద్యాలయాలు ఉండగా 9 విశ్వ విద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లు లేరన్నారు. విశ్వ విద్యాలయాలలో 474 ప్రొఫెసర్ పోస్టులు, 859 అసోసియేటెడ్ ప్రొఫెసర్ పోస్టులు, 2147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. కడప జిల్లాలోని ఒక్క యోగి వేమన విద్య విద్యాలయంలోనే 36 ప్రొఫెసర్, 42 అసోసియేటెడ్, 82 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. 2008 నుంచి నియామకాలు లేవు. దీని వలన ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు క్షీణించాయి. అధ్యాపకుల ఖాళీలు భర్తీ చేయని కారణంగా యుజిసి, రూసా నిధులు రాలేదు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందితో కాలం వెల్ల బుచ్చుతున్నారు.

**బకాయిలు:** ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పులు, మెష్ చార్జీల కింద రూ 6400 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కళాశాల యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల మీద ఒత్తిడి చేస్తున్నారు. సర్టిఫికెట్లు లేని కారణంగా విద్యార్థులు పై చదువులు చదవ లేక, ఉద్యోగాలకు పోలేక ఇబ్బంది పడుతున్నారు. జీవో 77.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యిబిసి వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు కూడా ఉచితంగా ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్పులు పథకాన్ని ప్రారంభించింది. కానీ దురదృష్ట వశాత్తూ ప్రైవేట్, ఎయిడెడ్ పీజీ కాలేజీలలో చదివే విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పులు పథకం వర్తించదని 2020 డిసెంబర్ 25 న వైకాపా ప్రభుత్వం జీవో 77 జారీ చేసింది. దీని వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారు.

**డిగ్రీ కాలేజీలు:** విద్యా సంవత్సరం ప్రారంభమై 2 నెలలయింది. ఇంటర్ మీడియట్ అయిపోయి 4 నెలలయింది. తెలంగాణా, పొరుగు రాష్ట్రాలలో నెల క్రిందటే డిగ్రీ ప్రవేశాలు పూర్తి అయ్యాయి. కానీ మన రాష్ట్రంలో ఇప్పటివరకూ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమే కాలేదు అని తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ డిమాండ్లు:** 1.విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న 3480 అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలి, 2.ఖాళీగా ఉన్న 9 వైస్ ఛాన్సలర్ల పోస్టులు భర్తీ చేయాలి, 3.రూ6400 కోట్ల ఫీజ్ బకాయిలు విడుదల చేయాలి, 4.జీవో 77 రద్దు చేయాలి, 5.డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి. మీడియా సమావేశంలో పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, నాగరాజు, వేమయ్య, బద్రి, మాస్, సాయి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- వీధి కుక్కల నియంత్రణకు మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- పిల్లలు, వృద్ధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి - వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం - సూర్య వాస్తవం, జూలై 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన పాదయాత్రల్లో భాగంగా మూడోరోజు ధర్మవరం పట్టణం లోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతతోపాటు జంతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి గల నిబద్ధతను మంత్రి పునరుద్ఘాటించారు. ఈ సందర్శనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ అక్కడి మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, స్టెరిలైజేషన్ విధానాలపై ఆరా తీశారు. ధర్మవరం పట్టణంలో సుమారు 3 వేల వీధి కుక్కలున్నట్లు అంచనా వేసిన నేపథ్యంలో వీటి వల్ల పిల్లలు, వృద్ధులు తదితర పౌరులు ఎదుర్కొంటున్న ప్రమాదాలను గమనించిన మంత్రి వీధి కుక్కల నియంత్రణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ ప్రక్రియలను వేగవంతం చేయడంతోపాటు, భారత జంతు సంక్షేమ బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడంలో మానవీయతతో కూడిన, శాస్త్రీయంగా ఆధారపడి ఉండే విధానాలే ప్రయోజనకరమని మంత్రి అభిప్రాయపడ్డారు. మునిసిపల్ అధికారులు ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రణలో మేము మానవీయంగా, జాతీయ ప్రమాణాలకనుగుణంగా పనిచేస్తామన్నారు. వ్యాక్సినేషన్ డ్రైవ్‌లను మరింత వేగంగా నిర్వహించడంతోపాటు, క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఎబిసి సెంటర్ల పాత్రను మరింత బలోపేతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రజల నుండి లభిస్తున్న స్పందన ప్రభుత్వానికి దిశానిర్దేశంగా మారుతోందని, ప్రజా అవసరాలపై స్పందించే పాలన అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించబోతున్నాం

- వారం రోజుల్లో డంపింగ్ యార్డ్ పనులు ప్రారంభం.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేకు మంచి స్పందన
- అన్న క్యాంటీన్లు, తల్లికి వందనంపై హర్షం - రాజీవ్ కాలనీ నుంచి గుత్తి రోడ్డుకు లింక్ రోడ్డు వేస్తామన్న ఎమ్మెల్యే



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 13:** 30 ఏళ్లుగా అనంతపురం రాజీవ్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు వారం రోజుల్లో పరిష్కారం చూపించబోతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్ తెలిపారు. రాజీవ్ కాలనీలో ఆయన ఇవాళ సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా తల్లివందనం పథకం ఇంట్లో ఎంత మంది ఉన్నా అందరికీ వస్తోందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అన్న కాంటీన్ల వలన తమకు సమయానికి ఆహారం దొరుకుతోందని కొందరు కూలీలు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి నాయకులు రాజీవ్ కాలనీ ని పూర్తిగా విస్మరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ విద్యుత్ సమస్యను పరిష్కరించమన్నారు. డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా చెత్త తరలిస్తున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ ని కూడా అక్టోబర్ 2 నాటికి తరలిస్తామన్నారు. వారం రోజుల్లో ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. గుత్తి రోడ్డు నుంచి రాజీవ్ కాలనీకి లింక్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో జగన్ రెడ్డి రాజకీయ కక్షతో అన్న క్యాంటీన్లను మూసివేయించారని.. దీని వలన ఎంతో మంది కూలీలు, పేద వర్గాల వారు ఇబ్బందులు పడ్డారన్నారు. అందుకే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు తెరిపించామన్నారు. నగరంలో డంపింగ్ యార్డ్ తో పాటు డ్రైనేజీ, నడిమివంక, మరువ వంకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి, లింగమయ్య, సాదిక్, మాబు, శోభ, చౌడయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, దాదాపీర్, బాబు, గోపాల్, ఖాసీం, రజాక్, రహీమ్, నబీరసూల్, వెంకటేశులు, నాగరాజు, సాంబశివుడు, ధనమూర్తి, కృష్ణమూర్తి, జి. అశోక్, ప్రభాకర్, జిలాన్ భాష, అశోక్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- అర్జీలను వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చు.**
**- అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, జూలై 13:** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 14న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

### సుపరిపాలనలో తొలి అడుగులో

## 12వ రోజు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి



**డోన్ - సూర్య వాస్తవం, జూలై 13:** డోన్ పట్టణంలోని పాతపేట ప్రాంతంలోని 5 వ, 6 వ వార్డుల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రారంభించిన అభివృద్ధి, పింఛన్ పునరుద్ధరణ, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా, పేదల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, గృహనిర్మాణం, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ ఇంటింటి సుపరిపాలన ప్రచార కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక బూత్ ఇన్చార్జులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 31 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, జూలై 13:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 31 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం తో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెంలతో పాటు కదిరి, ఎన్.పీ.కుంట, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 31 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### కోటా శ్రీనివాసరావు మృతి

## తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు

**- ప్రముఖ కళాకారుడు,**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఎస్ జైనుల్లా ఆబెద్దీన్ భాష**



**రాయచోటి - సూర్య వాస్తవం, జూలై 13:** ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం చేసిందని ప్రముఖ చిత్రకారుడు, నటుడు రచయిత, రంగస్థలం దర్శకుడు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష అలియాస్ అభినయ్ అన్నారు. కోట శ్రీనివాసరావు ఎన్నో చిత్రాలలో విభిన్నమైన పాత్రలు పోషించి, నవరసాలు పండించి సినిమా అభిమానుల మనసులు దోచుకుని వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప కళాకారుడు కోటా శ్రీనివాసరావు అని చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోట శ్రీనివాసరావు 1978లో ప్రాణం ఖరీదు అనే చిత్రంలో ప్రవేశించి అతను దాదాపు 750కి పైగా సినిమాలలో నటించాడు. ప్రతినాయకుడు, క్యారెక్టర్ యాక్టర్, సహాయ నటుడు వంటి వివిధ పాత్రలు పోషించి తొమ్మిది రాష్ట్ర నంది అవార్డులు అందుకున్నాడు అని చెప్పారు. కోటా శ్రీనివాసరావు మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటును ఎవరు తీర్చలేనిది అన్నారు.

### ఫ్రీ హెరీల్డ్ పై ప్రభుత్వం

# ఖచ్చితమైన స్పష్టత ఇవ్వనుందా..?

**- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న ఫ్రీ హెూల్డ్ పై కానరానీ స్పందన**
**- ఉత్తుత్త స్టేట్మెంట్ల తోనే ఏడాది ముగిసిన గడువు - లబోదిబోమంటున్న ఫ్రీ హెరీల్డ్ రైతులు.. కొనుగోలుదారులు**
**- ఫ్రీ హెల్డ్ పై నేడు రేపో స్పష్టత రాకుంటే ఆత్మహత్యలే అంటున్న కొనుగోలు దారులు, రైతులు**






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, జూలై 13:** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఫ్రీ ఓల్డ్ భూములపై నిగ పెట్టనే పెట్టింది. ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది అవుతున్నప్పటికీ ప్రభుత్వం రైతులకు ఫ్రీ హెరీల్డ్ భూములు విక్రయించుకొని అదే విధంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన కొనుగోలుదారులు రిజిస్టర్ చేసుకుంటూ వెంచర్లు వేసుకుంటూ విక్రయించుకునే సమయానికి కూటమి ప్రభుత్వం ఆపడంతో అటు రైతులు ఇటు కొనుగోలుదారులు తీవ్ర ఆవేదనకు గురి అయ్యారు. ప్రభుత్వం ఏడాదిగా ఫ్రీ హెూల్డ్ పై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వం నుండి ఫ్రీ హెూల్డ్ పై స్పష్టత వస్తుందా రాదా అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టా డుతున్నారు. ఇప్పటికే రైతుల నుండి కొనుగోలు చేసిన కొనుగోలు దారులు అగ్రిమెంట్లు టైం అయిపోతున్నప్పటికీ రైతులు తమకు అదనంగా సమయం ఇవ్వడం లేదని అంతేకాకుండా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పూర్తి చెల్లిస్తేనే తప్ప తాము రాసి ఇవ్వమని ఇలా ఒకరినొకరు గొడవలు పడుతూ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ పంచాయతీలు చేసుకుంటూ చివరకు చాలామంది కొనుగోలుదారులు కూడా ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి కూడా నెలపొందని పలువురు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఫ్రీ ఓల్డ్ భూములపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందంటే అటు రైతులు ఇటు కొనుగోలుదారులు ఇరువురు కూడా ఒక కొలిక్కి వచ్చి వ్యాపారాలు చేసుకునేందుకు సులువుగా ఉంటుందని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న వారి పంతాల కోసం ఒక ముఖ్యమంత్రి చేసిన జీవాలను ఆపడం మరొక ముఖ్యమంత్రి వారి ఇష్టానుసారంగా చేయడంతో మధ్యలో నిరుపేద రైతులు ప్రజలు రియాల్టర్లు అవస్థలు ఎదుర్కొంటున్నారే తప్ప బడ రాజకీయ నాయకులు బాగానే ఉన్నారన్న ఆరోపణలు రానే వస్తున్నాయి. ఏది ఏమైనా ఆకుపై ముళ్ళు పడ్డ ముళ్ళు పై ఆకుపై పడ్డ ఆకుకే గాయమని పలువురు ఇక మీదట నైనా ఫ్రీ హెూల్డ్ పై ప్రభుత్వం ఖచ్చితమైన స్పష్టమైన ప్రకటన ఇచ్చినట్లయితే రైతులు కొనుగోలుదారులు, రియల్ ధరలు కాస్త ఊపిరితో ఉంటారని పలువురు అంతేకాకుండా ఫ్రీ హెూల్డ్ పై స్పష్టత ఇచ్చినట్లయితే ప్రభుత్వానికి కూడా భూములు రిజిస్ట్రేషన్ లతో కోట్లాది రూపాయలు వస్తాయని ప్రభుత్వానికి లావాదేవీలు కూడా జరుగుతాయని చాలామంది ప్రముఖులు కావున రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కాస్త దృష్టి సారించి ఫ్రీ హెూల్డ్ పై కాస్త ఖచ్చితమైన ప్రకటన వెలువరించినట్లయితే భూదందా యధావిధిగా తాగడమే కాకుండా రైతులు కూడా కాస్త ఘటన పడే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆశిస్తున్నారు. అలా కాదని ప్రభుత్వం ఇలాగే నాన్చుతూ పోతూ ఉంటే తప్పకుండా కొనుగోలుదారులు అలాగే రైతులు విషయం తాగి ఆత్మహత్య చేసుకోవాల్సిందే తప్ప మరో దారి లేదంటూ పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కుటుంబ ప్రభుత్వం ఆలోచించి ఫ్రీ హోల్డ్ భూములపై వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకొని స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదని పలువురు కోరుతున్నారు.

## పార్టీ కోసమే పని చేస్తాం.. కార్యకర్త జోలికొస్తే పాతేస్తాం

**- మాజీ ఎమ్మెల్యే, ఎంపీ పాలకొండ్రాయుడు సంస్మరణ సభలో...**
**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు, సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి-సూర్య వాస్తవం, జులై 13:** బడుగు బలహీన వర్గాల పెన్నిధి , నిరుపేదల ఆశాజ్యోతి,పేదల పక్షపాతి రాయలసీమ రారాజు రాయచోటి ముద్దుబిడ్డ మాజీ ఎంపీ, ఎమ్మెల్యే దివంగత లేదు సుగవాసి పాలకొండ్రాయుడు ఆశయ సాధన కోసం పనిచేస్తానని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు, సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రానికి సమీపంలోని భైరవ గుట్ట వద్ద సుండుపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు సుగవాసి పాల కొండ్రాయుడు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ మేము ఎన్టీఆర్ వారసులం టిడిపి నాయకులు కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తాం అలాగని పార్టీకి మోసం చేస్తే పాతేస్తామన్నారు. కష్టపడి పని చేసిన ఏ కార్యకర్త జోలికి వచ్చిన మీ తరఫున నేను ముందుండి పోరాడతానని ఆయన భరోసా ఇచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గంలో టిడిపి ఓటమికి కారణమైన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ ఆదేశానుసారం టిడిపి కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కొంతమంది కోవర్టులు రాజంపేటలో టిడిపిని ఓడించారని విమర్శించారు. టిడిపిలో ఉంటూ పదవులు అనుభవిస్తూ టిడిపిని మోసం చేసిన వారికి పుట్టగతులు ఉండవన్నారు. అలాంటి వారికి అధిష్టానం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. వర్గాల పేరిట టిడిపి కార్యకర్తలకు ద్రోహం చేస్తే బండకేసి కొడతామన్నారు. టిడిపి కార్యకర్తలపై చెయ్యి వేస్తే మీ తాతల దగ్గరికి పంపిస్తామన్నారు. రాయచోటిలో రాజంపేటలో కార్యకర్తలకు అండగా నిలబడతామన్నారు. రెండు నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. తన తండ్రి ఏ ఆశయంతో పనిచేశారో అందరికీ తెలుసు కానీ ఆయన చివరి రోజుల్లో సుగవాసి కుటుంబానికి కొంతమంది తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 84 సంవత్సరాల వయసులో కూడా రాయచోటిలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపినీ గెలిపించారన్నారు. తన తండ్రి ఏ బాటలో నడిచారో అదే బాటలో నడుస్తానని పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వేలాదిమంది సంస్మరణ సభకు తరలిరావడ ంసంతో షదాయకం అన్నారు. మా తండ్రి మాకిచ్చిన వారసత్వం మీ అందరి అభిమానం అన్నారు. మా తండ్రికి అండగా నిలిచిన సుండుపల్లి మండల ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా యువ నాయకుడి పుట్టినరోజు వేడుకలు



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, జూలై 13:** అనంతపురంలో కూడేరు మండల బిజెపి యువ నాయకుడు భారత్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. అనంతపురంలోని స్థానిక ఆర్ట్స్ సైన్స్ కాలేజ్ దగ్గర పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో భరత్ అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ... భరత్ సేవా భావాన్ని, యువతలో ఆయనకు ఉన్న ఆదరణను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## పెళ్లకూరు మండలంలో బీజేపీ కొత్త కమిటీ

**పెళ్లకూరు- సూర్యా వాస్తవం, జూలై 13:** పెళ్లకూరు మండలంలో భారతీయ జనతా పార్టీ ఈ రోజు బీజేపీ రాష్ట్ర పార్టీ మార్గదర్శకాల మేరకు మండల కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు ఎద్దుల నరేందర్ రెడ్డి ,ఇంచార్జ్ కిషన్ రెడ్డి హాజరై, మండల కమిటీని ఖరారు చేశారు.సభలో బీజేపీ మండల అధ్యక్షులు కలిసేటి నరసింహులు, సతీష్ పృధ్వి రాజు, ఎద్దుల రామకృష్ణారెడ్డి,

నరసయ్య, కొమ్మ తొట్టి కైలాష్, హెల్త్ భరత్ కుమార్, రమణయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలు, గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలు వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.



# మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

- చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైసిపి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



**విజయనగరం టౌన్ – సూర్య వాస్తవం,జులై 13:** చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయడంలో దిట్ట అని ప్రజలిచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేయడంలో దిట్ట అని నిరూపించుకున్నారని వైసీపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం స్థానిక సుజాత ఫంక్షన్ హాల్లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఇచ్చిన హామీ లు అమలు చేయకుండా మోసం చేయడంలో చంద్రబాబు సిద్ధ హస్తుడన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఏ ఒక్క పథకాన్ని అమలు చేయకుండా మోసం చేశారన్నారు. ఏడాదిన్నర కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వలన ప్రజలికిచ్చిన హామీలు అమలు చేయించే బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా నేడు ప్రజలు వద్దకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రతిపక్ష పార్టీ గా మెడలు వంచి అమలు చేయించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా అన్ని పథకాలు అమలు చేసేసామ్ ప్రకటించడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.ఉచిత బస్సు, మహిళలకు 15000, నిరుద్యోగులకు 3000 వేలు ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు త్రికరణ శుద్ధితో ప్రజలిచ్చిన నమ్మకాన్ని అమలు చేస్తామని ప్రమాణ పత్రాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. అందుకే బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ,కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను గ్రామాల్లో,వార్డుల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖరరావులు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో విజయనగరం పట్టణాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయక, పెన్షన్లు సగం ఇచ్చి, తల్లికి వందనం పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందించడం లో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. జగన్మోహనరెడ్డి కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రశ్నించారు. నగరంలో వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధి తప్ప కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడని వారు ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం చేసున్న మొసాలను ప్రజలకు తెలియజేసి రానున్న కాలంలో పార్టీ అధికారంలోకి తీసుకొచే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు.కార్యకర్తలకు అండగా నాయకత్వం ఉంటుందన్నారు. అనంతరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, పార్టీ పరిశీలకులు కిల్లి సత్యన్నారాయణ, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు భాష పరిరక్షణకు నడుం బిగించాలి

- పాలకులు స్పందించే వరకు నిరంతర కార్యక్రమాలు
- ఎపి రాష్ట్ర స్థాయి తెలుగు భాషా పరిరక్షణ సదస్సు తీర్మానం



**కర్నూలు కార్పొరేషన్–సూర్య వాస్తవం,జులై 13:** తెలుగుభాష పరిరక్షణకు నడుంబిగించాలని , పాలకులు స్పందించే వరకు నిరంతర కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి తెలుగు భాషా పరిరక్షణ సదస్సు తీర్మానించింది. తెలుగు భాషా పరిరక్షణ సదస్సు కర్నూలు టిజివి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. తూమాటి సంజీవరావు రచించిన 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి.వెంకటేష్, విశ్రాంత ఐఎఎస్ అధికారి నందివెలుగు ముక్తేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సదస్సులో 26 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు చర్చించి 12 తీర్మానాలను ఆమోదించారు. అవి 'ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో తెలుగులోనే బోధన జరగాలి. పదవ తరగతి వరకు తెలుగు కచ్చితంగా రెండు పిరియడ్లు బోధించాలి. ఇంటర్మీడియట్‌లో తప్పనిసరిగా తెలుగు ప్రధాన అంశంగా ఉండాలి. డిగ్రీ, పీజీ, సాంకేతిక విద్యలో కూడా తెలుగు ఒక అంశంగా బోధించాలి. ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, వినతి పత్రాలు, జారీ చేసే ఉత్తర్వులు తెలుగులోనే ఉండాలి. పొరుగు రాష్ట్రాల మాదిరి తెలుగు భాషను ఉద్ధరించుకోవాలి. ఉత్తీర్ణత తరువాత ఇచ్చే సర్టిఫికెట్లు తెలుగు, ఆంగ్గంలో ఉండాలి' అని తీర్మానించారు. ఈ సదస్సులో అధ్యక్షులు కురాడి చంద్రశేఖర్ కల్కూర, సంచాలకులుగా పత్తి ఓబులయ్య , ఉపాధ్యక్షులు జెఎస్ఆర్కె శర్మ, కార్యదర్శి డాక్టర్ పార్వతీదేవి దండబోయిన, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎన్.శమంతకమణి, తెలుగు అధ్యాపకులు శ్యామసుందర శాస్త్రి, ఎం లక్ష్మయ్య, గుబ్బ బాలస్వామి, హైమావతి, సునీత, నీలిమ, సుబ్బలక్ష్మి,నంద్యాల అన్నం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఆ రంధ్రాలు..
# నరకానికి ద్వారాలు

- ఆర్టీసీ బస్టాండ్ రోడ్డుకు అడ్డంగా పెద్ద..పెద్ద రంధ్రాలు





**కదిరి – సూర్య వాస్తవం, జూలై 13:**లి కదిరి ఆర్టీసీ బస్టాండ్ నుంచి గ్యారేజ్ కు వెళ్ళే మార్గంలో రోడ్డుకు అడ్డంగా ఏర్పడిన రెండు పెద్ద..పెద్ద రంధ్రాలు నరకానికి ద్వారాలుగా ఉన్నాయి.డ్రైనేజీ కోసం నిర్మించిన పైప్ లైన్ పగిలి ఇలా తయారయ్యాయి. నిత్యం బస్సులు, బైకుల రాకపోకలతో పాటు జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఏర్పడిన ఈ గోతులు ఎవరి ప్రాణాలు తీస్తాయోనన్న ఆందోళన అందరిలో వ్యక్తమవుతోంది.వాటిని పూడ్పించి ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## బసినికొండ గంగాధర్ హత్య కేసులో
# నిందితులకు రిమాండ్



**మదనపల్లె –సూర్య వాస్తవం,జులై 13:** అన్నమయ్య జిల్లాలో సంచలనం రేకెత్తించిన మదనపల్లెలోని బసినికొండలో రియల్టర్ గంగాధర్ హత్య కేసులో నిందితులను పోలీసులు ఆదివారం రిమాండ్ కు పంపించారు. ఇందుకు సంబంధించి తాలూకా సీఐ కళా వెంకటరణ తెలిపిన వివరాలు. బసినికొండలో నారప్పగారి గంగాధర్ గత నెల 15న భార్య చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో ముగ్గురిని హత్య జరిగిన రెండు రోజులకే జిల్లా ఎస్పీ అరెస్టు చూపించారు. గంగాధర్ భార్య వనిత, ఆమె ప్రియుడు కలకడ బొడ్డిపల్లికి చెందిన రెడ్డి రాము, ఆటో డ్రైవర్ వెంకటేష్ లను అరెస్ట్ చేశారు. అయితే దర్యాప్తులో కొన్ని కీలక ఆధారాలు డిఎస్పీ మహేంద్ర కు లభించడంతో వారిని రిమాండ్ కు పంపకుండా దర్యాప్తు కొనసాగించి ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలో ఆదివారం గంగాధర్ భార్య అనిత ఆమె ప్రియుడు కేవి పల్లె మండలం, ఒడ్డి పల్లికి చెందిన కొరియర్ బాయ్ రెడ్డిరాం ను ఆదివారం సాయంత్రం రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో ఇంకా ఎవరి పాత్రైనా ఉందా అన్నా కోణంలో కేసు దర్యాప్తును ముమ్మరం చేశామని సీఐ తెలిపారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు చేరాలి

- ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి



**రాయచోటి–సూర్య వాస్తవం,జులై 13:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ఆదివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, తెలుగుదేశం పార్టీ నేతలు, ప్రజలు మంత్రికి శాలువా కప్పి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు స్థానికుల తోపాటు అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# నగరిలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యంలు







**అన్నమయ్య – సూర్య వాస్తవం, జూలై 13:** సంబేపల్లె మండలం ప్రకాశ్ నగర్ కాలనీ గ్రామం నగరిలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్ర మణ్యం లు పర్య టించి, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో మమేక మయ్యారు.కందూరు రామచంద్ర నాయుడు, ఉమా మహేశ్వర నాయుడుల నివాసంలో తేనీటి విందు స్వీకరించారు. వర్షాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులు, పంటలకు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలపై చర్చించారు. పాలుకు గిట్టుబాటు ధర లేదని వారి ఎదుట రైతులు వాపోయారు.

# రైలులో నుంచి పడి వృద్ధుడికి తీవ్ర గాయాలు





**మదనపల్లె –సూర్య వాస్తవం, జూలై 13:**రైలులో నుంచి పడి వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన ఆదివారం ఉదయం కురబలకోట మండలంలో వెలుగు చూసింది. కదిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ బాష కథనం మేరకు వివరాలు.. కర్ణాటక రాష్ట్రం, చింతామణి తాలూకా, బాగేపల్లి కి చెందిన కదిరప్ప (65) రెండు రోజుల క్రితం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు శనివారం రాత్రి గుంతకల్లు కి వెళ్లే రైలులో తిరుపతిలో ములకలచెరువుకు టికెట్ తీసుకొని రైల్లో బయలు దేరాడన్నారు. రైలు మార్గ మధ్యంలోని కురబలకోట రైల్వే స్టేషన్ వద్దకు రాగానే చీకట్లో మొలకల చెరువు వచ్చేసిందని దిగేందుకు డోర్లో నిలబడ్డాడు. రైలు ఆగే సమయంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్ళు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు చీకట్లో పడిపోవడం వల్ల రాత్రంతా అక్కడే ఉండి పోయాడు. ఆదివారం ఉదయం గ్రామస్తుల గమనించి కురబలకోట 108కు సమాచారం అందించారు. వెంటనే మనోహర్, భావజాన్ వెళ్లి బాధితున్ని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బాష తెలిపారు.



# రకరకాలుగా ప్రచార మోత!

'టికెట్ కొట్టు.. ఐఫోన్ పట్టు' పేరుతో ఆడియన్స్‌కు వర్జిన్‌బాయ్స్ (యువతకు మాత్రమే ట్యాగ్‌లైన్) మూవీ టీమ్ క్రేజీ ఆఫర్‌ను ఇచ్చింది. జులై 11న ఈ సినిమా టిక్కెట్లు కొన్న 11 మందికి ఐఫోన్లు గిఫ్ట్‌గా ఇచ్చింది. మనీ రెయిన్ ఇన్ థియేటర్స్ అనే కాన్సెప్ట్‌తో కొన్ని థియేటర్లలో మీపై వర్షంలా డబ్బులు కురుస్తాయని వాటిని సొంతం చేసుకోవచ్చునని ఆ సినిమా నిర్మాత రాజా దారపునేని ప్రకటించారు.జనాన్ని థియేటర్లకు రప్పించాలంటే చిన్న సినిమా నిర్మాతలకు తల ప్రాణం తోకలోకి వస్తోంది. ఎంత వెరైటీగా ప్రమోషన్లు చేసినా సరే చాలా చోట్ల మార్నింగ్ షో వేయించడం పెద్ద సవాల్‌గా మారింది. మొదటి రోజు మొదటి ఆటకు కనీసం పది మంది లేక బుకింగ్ కౌంటర్లు మూసేస్తున్న దాఖలాలు ఈ మధ్య ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో, 'వర్జిన్ బాయ్స్' టీమ్ ప్రచారానికి కొత్త ఎత్తు వేసింది. టికెట్లు కొన్నవాళ్ళలో పదకొండు మందికి లక్కీ డ్రా ద్వారా ఐఫోన్లను ఇస్తామని, షో రన్ అవుతున్న టైంలో పై నుంచి డబ్బులు వెదజల్లుతామని ప్రచారంలో పెట్టింది. నోట్లు విసిరే ప్రక్రియ ఆహ్వానించదగింది కాదు. ప్రేక్షకులు నోట్ల కోసం గొడవలు పడే ప్రమాదం ఉండొచ్చు.

ప్రేక్షకులను థియేటర్‌కు రప్పించే ఇలాంటి ప్రచార వ్యూహాలు గతంలోనూ నడిచాయి. బెనిఫిట్ షో ఉచితంగా ప్రదర్శించడం, మహిళలకు ఫ్రీ ఆటలు, ఒక టికెట్ కొంటే మరొకటి ఫ్రీ, విలన్ ఎవరో కనుక్కుంటే రూ.10 వేల గిఫ్ట్. రూ.100. కే బాల్కనీ ఇలా రకరకాలుగా ఆడియెన్స్‌ని రప్పించే ప్రయత్నాలు చాలా జరిగాయి.'వర్జిన్ బాయ్స్'తోపాటు పాటు సుహాస్ 'ఓ భామ అయ్యో రామా' ఈనెల 11న విడుదలయ్యాయి. ఈనెల 24న పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' విడుదల కానుంది. ఈ లోగా రెండు వారాల గ్యాప్‌లో ఐఫోన్, డబ్బులు విసిరే కార్యక్రమాలను చేపడతామని నిర్మాతలు ప్రకటించారు. **సరికొత్తగా ప్రచారకార్యక్రమాలు:** 'మార్కెట్లో మన సినిమా పేరు మార్మోగిపోవాలా..' అనేది టాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్. కాస్త ఆగి ఓటీటీలో చూసేద్దాంలే అనుకొనే ప్రేక్షకులను తొలిరోజే థియేటర్లకు పరుగులు పెట్టించాలంటే సరికొత్త ప్రచారంతో ఆసక్తి పెంచాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు. ఇదివరకటిలా రిలీజ్ డేట్ ప్రకటనల పోస్టర్లు, ప్రీ రిలీజ్ ఫంక్షన్లు, టీజర్లు, ట్రైలర్లు, ప్రమోషనల్ ఇంటర్వ్యూలకు మాత్రమే పరిమితం కావటం లేదు. అంతకుమించిన కంటెంట్‌ను ఎప్పటికప్పుడు సినీ ప్రియులకు వడ్డిస్తున్నారు. అసలు పాటలను తలదన్నే స్థాయిలో కవరు సాంగులు వస్తున్నాయి. మేకింగ్ వీడియోలు యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. హీరోలే లీకువీరులై కొన్ని సీన్లను రివీల్ చేస్తూ అసలు సినిమా ముందుంది అంటూ ఊరిస్తున్నారు. ఇలా ప్రచారపర్వం రోజురోజుకూ కొత్త పోకడలు పోతోంది.

# కోటా జీవితంలో ఎన్నో విషాదాలు.. వివాదాలు..!

**అమరావతి** – టాలీవుడ్ సీనియర్ నటుడు కోటా శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆదివారం తెల్లవారుజామున 4గంటల సమయంలో కోటా శ్రీనివాసరావు తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో భాధపడుతున్న ఆయన ఫిల్మ్ నగర్లోని తన స్వగృహంలోనే మరణించారు. దాదాపు 50 ఏళ్లుగా ఫిల్మ్ ఇండిస్ట్రీలో కొనసాగిన కోటా 750 కి పైగా సినిమాల్లో నటించి మెప్పించారు. కోట ఎప్పుడూ చెబుతూ ఉండే మాట.. " నేను చచ్చేదాకా నటించాలి. చచ్చిన తర్వాత నటుడిగా బతకాలి" అని చెప్పేవారు. పాత్రల విషయంలో ఆయన చేసిన ప్రయోగాలు అన్నీ ఇన్నీ కావు. ఇన్నేళ్ల కెరీర్ లో కోటా నటుడిగా మంచి పేరు సంపాదించుకోవడంతో పాటు ఆయన జీవితంలో ఎన్నో వివాదాలు విషాదాలున్నాయి..!



**ఎలా మర్చిపోతాను ?**2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో కోటా కుమారుడు ఆంజనేయ ప్రసాద్ మరణించాడు. తనకు తలకొరివి పెట్టాల్సిన కొడుక్కి.. తానే అంత్యక్రియలు చేయాల్సి రావడంతో తల్లడిల్లిపోయారు. ఆ బాధ నుంచి బయటపడ్డారా ? అని యాంకర్ అడిగినప్పుడు మర్చిపోవడానికి ఇదేమైనా జ్ఞాపకమా ? జీవితం.. ఎలా మర్చిపోతాను ? ఓ నిట్టూర్పు విడిచారు. కానీ నటనలో బిజీగా ఉండటం వల్ల ఆ బాధను ఎంతో కొంత తట్టుకోగలిగాను అని అనేవారు.

**నా భార్య నన్నెవరో గుర్తుపట్టలేదు : కోటా:** గతంలో ఓ ఇంటర్వ్యూలో కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ,,,, " నాకు 1968లో రుక్మిణితో పెళ్లయింది. 1973లో నా భార్య డెలివరీ అయినప్పుడు ఓ విషాదం జరిగింది. ఆమె తల్లి చనిపోయారు. అప్పుడు నా భార్యకు చిన్నగా షాక్‌లాంటిది వచ్చింది. దాన్ని నేను గమనించలేకపోయాను. తర్వాత తను సైకియాట్రిక్ పేషెంట్‌గా



మారిపోయింది. 30 ఏళ్లపాటు నేనెవరో కూడా గుర్తుపట్టలేదు. తను తిట్టినా ఓర్పుగా సహించాను. ఎందుకంటే తను నా భార్య. ఈ విషయం నాకు క్లోజ్‌గా ఉండేవారికి మాత్రమే తెలుసు. ఎవరికీ చెప్పలేదు. "

**ఎంత పేరో అన్ని కష్టాలు : కోటా:**" నా రెండో కూతురు ఎంకాం చదివింది. ఎప్పుడూ రిక్షా ఎక్కలేదు అని విజయవాడలో బంధువులతో కలిసి రిక్షా ఎక్కింది. ఎదురుగా బ్రేకులు ఫెయిలైన లారీ వేగంగా వచ్చి ఆ రిక్షాను ఢకొట్టింది. ఆ ప్రమాదంలో కొందరు చనిపోగా నా కూతురు కాలు కోల్పోయి ప్రాణాలతో బయటపడింది. బ్యాంకులో ఎవరిదగ్గరైతే గుమాస్తాగా పనిచేశానో ఆయనే నాకు వియ్యంకుడయ్యాడు. నా కూతురు జీవితం బాగుపడిందని సంతోషించేలోపే నా కుమారుడు చనిపోయాడు. ఆ భగవంతుడు ఎంత పేరిచ్చాడో అన్ని కష్టాలిచ్చాడు. ఇవన్నీ గుర్తుచేసుకుని అప్పుడప్పుడు ఇంట్లో కూర్చుని ఏడుస్తూ ఉంటాను " అని కోట కన్నీరుపెట్టారు. **సినిమా కెరీర్‌లో కష్టాలు..!** ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించిన కోటా కెరీర్ లో మాయని మచ్చగా నిలిచిన పాత్ర కూడా ఒకటి ఉంది. ఈ పాత్ర కారణంగా ఆయన తన్నులు కూడా తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. అది కూడా ఇండిస్ట్రీ దేవుడిలా కొలిచే ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా తీసిన సినిమాలో పెద్దయన పాత్ర చేయడం కోటాపై కోపానికి కారణం అయ్యింది. వాస్తవానికి కోటా శ్రీనివాస్ రావు ఈ సినిమాలో నటించారు కాని.. ముందుగా తన పాత్ర ఏంటో చెప్పకుండా చివరి నిమిషంలో చెప్పారట. అప్పటికే పెద్ద నటుడు కాకపోవడంతో ఆ సినిమా నుంచి బయటకు రాలేక, కమిట్ మెంట్ ఇవ్వడంతో ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని అసలు విషయాన్ని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు కోటా శ్రీనివాసరావు.



# ఉత్కంఠగా లార్డ్ టెస్ట్...లక్ష్యం 193

**- సుందర్ 4 వికెట్ల మాయజాలం**
**- రాణించిన బుమ్రా, సిరాజ్**
**- ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ 192/10**

లార్డ్స్‌లో వాషింగ్టన్ సుందర్ (4/22) మాయ చేశాడు. మిడిల్ ఆర్డర్‌తో మొదలెట్టిన సుందర్.. టెయిలెండర్లనూ పడగొట్టాడు. జశ్‌ప్రీత్ బుమ్రా (2/38), మహ్మద్ సిరాజ్ (2/31) సైతం మెరవటంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 192 పరుగులకు కుప్పకూలింది. జో రూట్ (40), బెన్ స్టోక్స్ (33) రాణించగా భారత్‌కు ఇంగ్లాండ్ 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. నవతెలంగాణా లండన్ : లార్డ్స్ టెస్టు రసవత్తరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇరు జట్లు సమవుజ్జీలుగా నిలువగా.. రెండో ఇన్నింగ్స్ షూటౌట్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ 192 పరుగులు చేసింది. పిచ్ బ్యాటింగ్‌కు కష్టసాధ్యంగా మారగా.. స్పిన్‌కు సైతం అనుకూలించటం మొదలెట్టింది. దీంతో వాషింగ్టన్ సుందర్ (4/22) ఇంగ్లాండ్ తోక కత్తిరించాడు. సుందర్ మాయజాలంతో ఇంగ్లాండ్ ఆఖరు 4 వికెట్లను 11 పరుగులకే కోల్పోయింది. 62.1 ఓవర్లలో ఆ జట్టు 192 పరుగులకు ఆలౌటైంది. జో రూట్ (40, 96 బంతుల్లో 1 ఫోర్), బెన్ స్టోక్స్ (33, 96 బంతుల్లో 3 ఫోర్లు) రాణించారు. ఒలీ పోప్ (4), జేమీ స్మిత్ (8)లు స్వల్ప స్కోర్లకు నిష్క్రమించారు. ఆ ఇద్దరు మెరిసినా : ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 192 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్లు జాక్ క్రాలీ (22), బెన్ డకెట్ (12) ఆశించిన ఆరంభం ఇవ్వలేదు. ఫామ్‌లో ఉన్న ఒలీ పోప్ (4) సైతం తేలిపోయాడు. మహ్మద్ సిరాజ్ ఉదయం సెషన్ ఆరంభంలోనే ఈ ఇద్దరిని సాగనంపాడు. జాక్ క్రాలీని నితీశ్ అవుట్ చేయగా ఇంగ్లాండ్ 50/3తో నిలిచింది. ఈ దశలో జో రూట్ (40), హ్యారీ బ్రూక్ (23) నాల్గో వికెట్‌కు 41 బంతుల్లోనే 37 పరుగులు జోడించారు. ఆకాశ్ దీప్ మెరుపు వేగంతో బ్రూక్ వికెట్లను గిరాటేశాడు. కెప్టెన్ బెన్ స్టోక్స్ (33)తో జతకలిసిన రూట్ ఐదో వికెట్‌కు 128 బంతుల్లో 67 పరుగులు జత చేశాడు. రూట్, స్టోక్స్ క్రీజులో ఉండగా ఇంగ్లాండ్ భారీ స్కోరు దిశగా సాగింది. 154/4తో నిలిచిన ఇంగ్లాండ్‌ను వాషింగ్టన్ సుందర్ కట్టడి చేశాడు. జో రూట్, బెన్ స్టోక్స్ సహా విధ్వంసకర బ్యాటర్ జెమీ స్మిత్ (8)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. సుందర్ మాయకు చివరి 4 వికెట్లకు 11 పరుగులకే చేజార్చుకున్న ఇంగ్లాండ్.. ఆఖరు ఆరు వికెట్లను 38 పరుగులకే కోల్పోయింది. టెయిలెండర్లలో క్రిస్ వోక్స్ (10) ఒక్కడే రెండెంకల స్కోరు అందుకున్నాడు. బ్రైడన్ కార్స్ (1), షోయబ్ బషీర్ (2)లు పేస్, స్పిన్‌కు దాసోహం అయ్యారు. పరుగుల వేట గగనమైన పిచ్‌పై భారత బౌలర్లు అంచనాలను అందుకున్నారు. 192 పరుగులకే ఇంగ్లాండ్‌ను ఆలౌట్ చేశారు. కానీ మన బౌలర్లు క్రమశిక్షణ పాటించలేదు. ఫలితంగా, 32 పరుగులను ఎక్స్‌ట్రాల రూపంలో ఇచ్చుకున్నారు. లార్డ్స్ టెస్టు ఫలితంలో ఈ ఎక్స్‌ట్రాలు కీలక పాత్ర పోషించే అవకాశం లేకపోలేదు!.




# మెరిసిన సురేఖ, ప్రీతికా

**భారత్‌కు రజతం, కాంస్య పతకాలు**




**మాడ్రిడ్:** స్పెయిన్ వేదికగా జరుగుతున్న ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్–4లో భారత మహిళల బృందం సత్తా చాటింది. జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్, ప్రీతికా ప్రదీప్‌లతో కూడిన త్రయం శనివారం జరిగిన కాంపౌండ్ టీమ్ ఈవెంట్లో రజతం సాధిం చారు. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సురేఖ గురి అదరడంతో కాంస్యం కూడా వచ్చి చేరింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 16 ఏళ్ల ప్రీతికా 2,116 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. దాంతో, భారత బృందం ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే.. పసిడి పోరులో ఒత్తిడికిలోనై ఓటమి పాలైంది. హెూరాహెూరీగా సాగిన ఫైనల్లో చైనీస్ తైపీ బృందం 1,431 పాయింట్లతో వరల్డ్ రికార్డు స్కోర్‌తో స్వర్ణం ఎగరేసుకు పోయింది. అనంతరం జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో సురేఖ, రిషభ్ యాదవ్ ద్వయం పదో సీడ్ జంటను చిత్తు చేసి కాంస్యం అందించారు. మహిళల కాంపౌండ్ టీమ్ సెమీఫైనల్లో మాత్రం భారత ఆర్చర్లు నిరాశపరిచారు. నెదర్లాండ్స్‌కు చెందిన 12వ సీడ్‌ల చేతిలో ఓటమిపాలయ్యారు.

# మెరిసిన షెఫాలీ

**ఐదో టీ20లో ఇంగ్లాండ్ గెలుపు**

**బర్మింగ్‌హామ్ :** సిరీస్ చేజారినా.. ఆతిథ్య ఇంగ్లాండ్ ఊరట విజయం దక్కించుకుంది. బర్మింగ్‌హామ్‌లో జరిగినభారత్, ఇంగ్లాండ్ మహిళల ఐదో టీ20లో ఆతిథ్య జట్టు 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ఆఖరు బంతికి ఛేదించింది. ఓపెనర్లు డానీ (56, 37 బంతుల్లో 9 ఫోర్లు), సోఫియా (46, 30 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) సహా టామీ (30, 20 బంతుల్లో 5 ఫోర్లు) రాణించారు. దీప్తి శర్మ (2/31), అరుంధతి రెడ్డి (2/47) మెరిసినా..




భారత్‌కు ఓటమి తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 20 ఓవర్లలో 7 వికెట్లకు 167 పరుగులు చేసింది. డబ్ల్యూపీఎల్ ఫామ్‌తో ఇంగ్లాండ్ టూర్‌కు వచ్చిన షెఫాలీ వర్మ.. 10 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించింది. ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌ను 3–2తో టీమ్ ఇండియా గెల్చుకుంది. పది వికెట్లతో మెరిసిన తెలుగమ్మాయి శ్రీ చరణి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచింది.

# సేవాభావం రమేష్ నాథ్ మార్గం

**- రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ నాథ్ లింగుట్ల వారి సేవలు ఎనలేనివి జిల్లా కలెక్టర్**
**- పేదరిక నిర్మూలన దిశగా పి ఫోర్ ఫౌండేషన్ అనే విన్నూత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టారు : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**
**- రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ అధినేత రమేష్ మానవతవాది తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు**
**- రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**









**తిరుపతి-సూర్య వాస్తవం, జూలై 13:** సహృదయ మూర్తిగా, సహనశీలిగా, సేవా తపస్విగా.. తన శేష జీవితాన్ని సమాజాభివృద్ధి కోసం అంకితం చేసిన మార్గదర్శి శ్రీ రమేష్ నాథ్ లింగుట్ల అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ దశమ (10 వ) వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, వారి సేవా కార్యక్రమాలు ఎనలేనివి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.ఆదివారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ దశమ (10వ) వార్షికోత్సవ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ నాథ్ లింగుట్ల, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, టీటీడీ మెంబర్ భాను ప్రకాష్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మన జిల్లాలో ఎన్నో ఎన్జీవోస్ ఉన్నాయని ప్రభుత్వంతో పాటు వాళ్లు చేయి కలిపి వాళ్ళ మేరకు వాళ్ళు వివిధ రంగాల్లో సహాయం చేయడం అనేది చాలా గొప్ప విషయం చెప్పాలి అన్నారు. ఎందుకంటే చాలా ఎన్జీవోస్ ఎలాంటి స్వలాభం ఆశించకుండా స్వచ్ఛందంగా వాళ్ళు ముందుకు వచ్చి సేవా దృక్పథంతో సహాయం సహకారాలు చేస్తా ఉంటారు అని తెలిపారు. కార్యాలయపు పని విషయంలోనే కాకుండా ఈరోజు వాళ్ళని ప్రత్యేకంగా కలవడం నిజంగా చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. డాక్టర్ రమేష్ నాథ్ గారు లండన్ లో లగ్జరీ లైఫ్ ఉండిన అవన్నీ వదిలేసి తన మాతృభూమికి మరి ముఖ్యంగా తిరుపతి జిల్లాకి ప్రజలకి తన వంతు సహాయం చేయాలని తిరిగి రావడం అనేది నిజంగా జిల్లా వాసుల అదృష్టం అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు వాళ్ళ రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా ఆయన ఆధ్వర్యంలో చేయడం అనేది నిజంగా చాలా గొప్ప విశేషం అని తెలిపారు. ఈరోజు ఈ అసోసియేషన్ కి ఇంతమంది పెద్దలు ఎమ్మెల్యే , డిప్యూటీ మేయర్ ఆర్ సి ముని కృష్ణ, మరి ముఖ్యంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, రాస్ నుంచి వెంకటరత్న, మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి తదితరులు ప్రముఖులు ఇక్కడకు రావడం గొప్ప విశేషం అన్నారు. వారి ఆధర్వంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు కాబట్టి ఆయన మంచితనానికి మనం అందరం కూడా తోడ్పాటు ను అందిస్తూ ప్రభుత్వ నుంచి, జిల్లా యంత్రాంగం నుంచి వారు అడిగినవి చేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కూడా పి బి4 అనే మంచి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు అని అన్నారు.

పి బి 4 ఫౌండేషన్ అనే ఉండేదని ఇప్పుడు స్మార్ట్ ఆంధ్ర లో భాగంగా పబ్లిక్ ,ప్రైవేట్ , పార్టనర్షిప్ అంటే ప్రజలను కూడా ఇందులో భాగస్వామ్యం చేయడం కోసం పి ఫోర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. చిన్న స్థాయి నుంచి పై స్థాయికి ఎదిగిన చాలా మంది ఉన్నారని, నేను కూడా బాగా చదువుకొని ఈరోజు ఈ స్థాయిలోకి పైకి రావడం జరిగిందన్నారు. టాప్ 10% వాళ్ళు ఏదైతే అత్యంత బడుగు బలహీనవర్గాలు బాటమ్ 20% నిజమైన పేదరికంలో ఉన్నటువంటి బాటమ్ 20% లో ఉన్నటు వంటి వాళ్ళకి చేయూత నివ్వటం, దత్తత తీసుకోవడం, వాళ్ళ తోచిన సహాయం చేయటానికి సాయం చేయటం టాప్ 10% వాళ్ళు బాటమ్ 20% వాళ్ళకి సహాయం చేసే విన్నూత మైన వంటి కార్యక్రమాన్ని కి గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీకారం చుట్టారన్నారు. గత వారం క్రితం కిందట కూడా అన్ని నియోజక వర్గాల ఎమ్మెల్యేతో ప్రజాప్రతినిధులతో అదేవిధంగా ఎంపీలతో మంత్రులతో జిల్లా యంత్రం గా మొత్తం కూడా సమావేశాలు నిర్వహించి పి ఫోర్ యొక్క ముఖ్య ఉద్దేశం చెప్పడం జరిగింది అని అన్నారు. ఆ కార్యక్రమంలో కూడా ఎంతోమంది ఎన్జీవో లు సహాయ సహకారాలు అవసరమని ఈ వేదిక ద్వారా అందరిని కూడా విన్నవించుకుంటున్నాను అని తెలిపారు.







మనమందరము గ్రామ, హాబిడేషన్ వారీగా బాటమ్ 20% అనేది కాస్ట్, కమ్యూనిటీ వారీగా కూడా ఉంది ఇక్కడ ఉన్న వాళ్ళందరికీ కూడా నేను రిక్వెస్ట్ చేస్తాను చాలా పెద్దవాళ్ళు స్టేజ్ మీద ఉన్నారు దయచేసి మీకు తోచినంత ఒక కుటుంబం గానీ, రెండు కుటుంబాలను, గ్రామమును దత్తత తీసుకోవచ్చని తెలిపారు. శ్రీనివాస%శీ% ట్రస్ట్ వాళ్ళు టీవీఎస్ తరఫున సుమారుగా మన జిల్లాలో 60 గ్రామాలను పైగా తీసుకునేలా కార్యక్రమాన్ని చేస్తున్నారని అన్నారు. మన జిల్లాకు ఉన్న అదృష్టం ఏంటంటే 131 మెగా ఇండస్ట్రీస్ ఉన్నాయి వాళ్లను కూడా రిక్వెస్ట్ చేయడం జరిగిందినీ వాళ్ళందరూ కూడా వాళ్ళ చుట్టు పక్కన ఉన్నటువంటి గ్రామాలను ఎక్కడ ఎక్కడైతే ఉన్నారో వాళ్లు కూడా అక్కడ ఉన్నటువంటి కొన్ని కమ్యూనిటీస్ నీ దత్తత తీసుకుంటున్నారు అని అన్నారు. నేను కూడా కలెక్టరేట్ పక్కన ఉన్న నక్కల కాలనీ లోని ఐదు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇది ఒక మంచి కార్యక్రమం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలి, మన జిల్లాలో బంగారు కుటుంబాలు 83,000 పై గా ఉన్నాయి అని ఇప్పుడు 5,000 మందిని మనం ట్యాగ్ చేసుకోగలిగాము అని అన్నారు. అందరు మార్గదర్శకులు కావాలని కోరుకుంటూ మరొకసారి డాక్టర్ రమేష్కి వాళ్ళ ఫౌండేషన్ కి కూడా మరొకసారి కృతజ్ఞతలు అని అన్నారు. తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవ కార్యక్రమం పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ రమేష్ నాథ్ లింగుట్ల వారు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఇటీవల జరిగినతుఫాను వల్ల నష్ట పోయిన శ్రీకాకుళం విశాఖపట్నంలో బాధితులకు తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ స్థాపకులు రమేష్ వారు మానవతవాద అని అన్నారు. ఈ గ్లోబల్ ఫౌండేషన్ ఇంకా చాలా అభివృద్ధిలోకి రావాలని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని, ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం మొదలుకుని నేటి శేష జీవితం వరకు.. తన జీవితాన్ని సేవా దృక్పథంతో మలుచుకుని మహనీయుల వరుసలో స్థానం పొందిన ఘనత శ్రీ రమేష్నాథ్కి దక్కుతుందన్నారు. ఆయన చేపట్టిన సేవలు, తీసుకొచ్చిన సంస్కరణలు సమాజంలో శాశ్వత ఫలితాలను ఇచ్చే విధంగా రూపుదిద్దుకున్నాయని, నిరుద్యోగులకు బాసటగా నిలవడం వరకే కాకుండా, ఉద్యోగులకు మెలకువలను నేర్పడానికి కూడా తన సేవలను విస్తరించారని కొనియాడారు. అన్నదానం మొదలుకుని ఆధ్యాత్మిక యాత్రల వరకు.. వస్త్ర దానం నుంచి విద్యాదానం వరకు అనేక సేవలు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.








PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )